APTF

# ANDHRA PRADESH TEACHER'S FEDERATION

Established: 1947: Regd No. 257- Recognition G.O. No. 167

**PRAKASAM DISTRICT UNIT**

President
S.GURUNADHA SARMA, B.A., B.Ed.,
Cell : 94400 58450

Seetarama Rao Bhavan
37-1-386 (8), Dharavari Thota
ONGOLE - 523 001, Ph : 233082

General Secretary
B. RAGHU BABU, M.A., B.Ed.,
Cell : 9390384799

# ఉపాధ్యాయుల బదిలీల జీఓ 38 విడుదల

ప్రభుత్వ, పంచాయితీరాజ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బదిలీల నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి రాజేశ్వర్ తివారీ జిఓ నం. 38 ద్వారా శనివారం సాయంత్రం విడుదల చేశారు.

- ఈ నిబంధనలను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల బదిలీ నిబంధనలు 2012 అని పిలుస్తారు. ఈ నిబంధనలు తక్షణమే అమలులోని వస్తాయి. ఈ నిబంధనల ప్రకారం .....
- ఒక పాఠశాలలో 2 సం॥లు సర్వీస్ నిండిన వారు బదిలీకి దరఖాస్తు చేసుకోవచ్చు.
- జులై 1వ తేదీ నాటికి ఒక పాఠశాలలో 8 సం॥లు సర్వీస్ నిండిన వారిని తప్పనిసరిగా బదిలీ చేస్తారు.
- రిటైర్మెంటుకు రెండు సంవత్సరాలలోపు సర్వీసు ఉన్న వారిని 8 సం॥లు నిండినప్పటికీ వారి అంగీకారం లేకుండా బదిలీ చేయరు.
- బాలికల ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న 50 ఏళ్ళలోపు వయసు కలిగిన పురుష ఉపాధ్యాయులను తప్పనిసరిగా బదిలీ చేస్తారు.
- ఎస్ఎస్‌సి పరీక్షలలో 10 శాతంలోపు ఫలితాలు సాధించిన పాఠశాలల (ప్రధాన) ఉపాధ్యాయులను 4వ కేటగిరి పాఠశాలలకు బదిలీ చేస్తారు. ఆ సబ్జెక్టుల్లో 10% కంటె తక్కువ వస్తే
- బాలికల పాఠశాలల్లో బదిలీకి మహిళా ఉపాధ్యాయులకే ప్రాధాన్యమిస్తారు. మహిళలు లభించని పక్షంలో 50 సం॥ల వయస్సు దాటిన పురుష ఉపాధ్యాయులను బదిలీకి అనుమతిస్తారు.

**ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్:**

- 20%పై బడిన హెచ్ఆర్ఏ ఉన్న 1వ కేటగిరీ ప్రాంతాలకు సంవత్సరానికి 1 పాయింటు
- 14.5% హెచ్ఆర్ఏ కలిగిన 2వ కేటగిరీ పాఠశాలలకు సంవత్సరానికి 2 పాయింట్లు
- 12% హెచ్ఆర్ఏ కలిగి, బస్సు సౌకర్యం ఉన్న 3వ కేటగిరీ పాఠశాలలకు సంవత్సరానికి 3 పాయింట్లు
- 12% హెచ్ఆర్ఏ కలిగి ఏ విధమైన రోడ్డు సౌకర్యం లేనటువంటి 4వ కేటగిరీ ప్రాంతాలకు 5 పాయింట్లు కేటాయించారు.
- 2011 జూన్‌లో 4వ కేటగిరీగా గుర్తించిన పాఠశాలల ఉపాధ్యాయులకు ఆ ప్రాతిపదికనే పాయింట్లు కెటాయిస్తారు. ఇకనుండి పంచాయితీరాజ్ డిపార్టమెంట్ నుండి సమాచారం తీసుకొని జిల్లా కలెక్టరు 4వ కేటగిరీ పాఠశాలలను ప్రకటిస్తారు.
- ప్రతి 5 సంవత్సరాల సర్వీసుకు ఒక పాయింట్ చొప్పున ఉపాధ్యాయుల మొత్తం సర్వీసుకు పాయింట్లు కేటాయిస్తారు.

**అదనపు పాయింట్లు:**

- గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులకు 10 అదనపు పాయింట్లు.
- 2 సం॥లోపు రిటైరయ్యే టీచర్లకు 10, అవివాహిత మహిళా టీచర్లకు 10 అదనపు పాయింట్లు కేటాయిస్తారు.
- భార్య / భర్త ప్రభుత్వ ఉద్యోగులైతే 10 అదనపు పాయింట్లు కేటాయిస్తారు. అయితే ఈ సదుపాయం 8 ఏళ్ళలో ఒక్కసారి ఎవరో ఒక్కరు మాత్రమే వినియోగించుకోవడానికి అనుమతిస్తారు.
- ఇరువురు ఉపాధ్యాయులకు సమానమైన పాయింట్లు వచ్చిన సందర్భంలో ఆ కేడర్‌లోని సర్వీసు సీనియార్టీకి ప్రాధాన్యత ఇస్తారు. or Service Search
- సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాలు, క్రీడలలో ప్రతిభ ప్రాతిపదికగా పాయింట్లు కేటాయిస్తారు.

  జిల్లా స్థాయికి 5గురికి మించి విద్యార్థులను పంపితే - 2 పాయింట్లు

  రాష్ట్ర స్థాయికి ముగ్గిరికి మించి పంపితే - 2 పాయింట్లు

  జాతీయ స్థాయికి ఇరువురికి తగ్గకుండా పంపితే - 2 పాయింట్లు

  జిల్లా స్థాయిలో 2, రాష్ట్ర జాతీయ స్థాయిలో కనీసం ఒక్కరు విద్యార్థులు అవార్డులు సాధిస్తే సంబంధిత ఉపాధ్యాయులకు - 3 పాయింట్ల చొప్పున అదనంగా కేటాయిస్తారు.

  ఎస్ఎస్‌సి పరీక్షలలో ఒక పాఠశాలలో 91 నుండి 100% విద్యార్థులు 10 జిపిఏ సాధించిన యెడల 10 పాయింట్లు

  71-90% నుండి 10 జిపిఏ సాధిస్తే 8 పాయింట్లు

  61-60% మంది 10 జిపిఏ సాధిస్తే 6 పాయింట్లు

  50-60% మంది 10 పిజిఏ సాధిస్తే 4 పాయింట్లు చొప్పున పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ కేటాయిస్తారు. అయితే ఆయా ఉపాధ్యాయులు 80% హాజరు కలిగి వారి సిలబస్‌ను సకాలంలో పూర్తిచేసినప్పుడే పై పాయింట్లకు అర్హులు.
- క్రమశిక్షణా చర్యలకు గురియైన ఉపాధ్యాయులకు 4 సం॥ల వరకు ఏ విధమైన ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్ అనుమతించరు.